
# ఆమని కోయిల

- ఎం.ఆర్.వి. సత్యనారాయణమూర్తి

రాజేష్, మారుతీ కంటెస్సా రివ్వున దూసుకువచ్చి కళామందిరం ముందు ఆగింది. కార్యదర్శి రవి కుమార్ గబగబా వచ్చి కారు దిగిన రాజేష్‌ను విష్ చేసి సాదరంగా లోపలకు తీసుకువెళ్ళాడు.

నగరంలోని అందమంతా ఆడిటోరియంలోనే వుంది. కారణం... ఆ రోజు ప్రముఖ సాంస్కృతిక సంస్థ 'అభిరుచి' వారు 'మిస్‌సిటీ' పోటీ నిర్వహిస్తున్నారు. వందలకొద్దీ వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసి ఏభైమందిని ప్రీ ఫైనల్‌కు ఎంపిక చేశారు. నగరంలోని అతిపెద్ద ప్రైవేట్ కంపెనీ జనరల్ మేనేజర్ రాజేష్‌ని ఈ అందాలపోటీకి జడ్జిగా నియమించారు.




రవికుమార్ అందించిన ఫైలులోని అభ్యర్థినుల ఫోటోలు పరిశీలించాడు రాజేష్. సృష్టిలో ఇన్ని భిన్నమైన సుందర రూపాలుంటాయని అతను ఈనాడే తెలుసుకున్నాడు.

'మిస్‌సిటీ' పోటీ ప్రారంభమయ్యింది. అభ్యర్థినులు వేదిక మీదకు వచ్చి తమ సోయగాలను ప్రదర్శిస్తున్నారు. తన కంపెనీలో ఎంతో మంది స్త్రీలు పనిచేస్తున్నారు. కానీ, వారి అందానికి అలంకరణలెక్కువ.

ఫస్ట్ రౌండ్ పూర్తయ్యింది. అందులో పది మందిని ఎంపిక చేశాడు రాజేష్. వారు మరలా వేదిక మీదకు వచ్చి, తమ సౌందర్యాన్ని మరోమారు ప్రదర్శించి ప్రేక్షకులను సమ్మోహితులను చేశారు. వారందరిలోనూ కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్న ఆమె ఫోటో మరొకసారి చూశాడు.

సుస్మిత! నిజమే అమెది నిత్యహసితవదనమే. వేదిక మీద నున్న ఆమెను మరొకసారి పరిశీలనగా చూశాడు. అప్సరసలు, కిన్నెరలు అంటే ఈమె కోవకు చెందిన వారేనని అనుకున్నాడతను. సుస్మిత 'మిస్‌సిటీ'గా ఎన్నికైంది. ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో ఆడిటోరియం దద్దరిల్లిపోయింది. నగర మేయర్ శారద సుస్మితకు బంగారు కిరీటం ధరింపచేయగా రాజేష్ ఆమెకు 'అభిరుచి' వారి ప్రత్యేక గిఫ్ట్‌ను బహూకరించాడు.

ఫంక్షనయ్యాక ఇంటికి చేరిన రాజేష్‌కు నిదురే కరువయ్యింది. కన్ను మూసినా, తెరిచినా సుస్మిత రూపమే అతని కళ్ళ ముందు కదలాడుతోంది.

క్షీరసాగర మథనం నాటి జగన్మోహినిలా ఒకసారి, హరిత వస్త్రధారిణియై అలవోకగా నడచివస్తున్న వనకన్యలా మరియొకసారి, పొలానున్న నాయుడి బావకు భోజనం పట్టుకెళ్తున్న ఎంకిలా, విశ్వనాథుని కిన్నెరసానిలా, ప్రవరాఖ్యుని కథలో వరూధినిలా భిన్న భిన్నరూపాలలో ఆమె అతనికి కన్పిస్తూ అతణ్ని వివశుణ్ని చేస్తోంది ఆమె రూపం.

అందగత్తెలుంటారు. నిజమే! ఒకసారి చూశాకే మళ్ళీ మరొకసారి చూడాలనిపిస్తుంది. కానీ, సుస్మిత రూపం అలా కాదే! అందానికి నిర్వచనమే ఆమె అన్నట్లుగా వుంది ఆమె రూపం. వెన్నెల జల్లులాంటి ఆమె చిరునవ్వు అతన్ని బాగా ఆకట్టుకొంది.

ఎన్నో రోజుల శ్రమించి ఒక రాజ్యాన్ని జయించిన విజయం కంటే, సూటిగా ఆమె చిరునవ్వును పొందగలిగిన వాడే వీరుడు, ధీరుడు, అదృష్టవంతుడూ.

❋ ❋ ❋

మర్నాడు ఉదయమే 'అభిరుచి' కార్యదర్శి రవికుమార్‌కి ఫోన్‌చేసి సుస్మిత వివరాలు తెలుసుకున్నాడు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలరావుగారి ఏకైక కుమార్తె. ఎం.ఎ. ఫైనలియర్ చదువుతోంది. చదువుతోపాటు సంగీతంలో కూడా ఎన్నో బహుమతులు పొందింది.

తన ఫ్రెండ్ సుధీర్‌ని అర్జంటుగా రమ్మని ఫోన్ చేశాడు. పది నిమిషాల్లో సుధీర్ రాజేష్ ఇంటికి వచ్చాడు.

"సుధీ! నిన్న కళామందిరంలో జరిగిన అందాలపోటీకి జడ్జిగా వెళ్ళాను. 'మిస్‌సిటీ'గా ఎన్నికైన సుస్మితను పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నాను. నువ్వు ఎన్నోసార్లు నన్ను అడిగావు పెళ్ళి చేసుకోమని, కానీ, వాయిదాలు వేస్తూనే వచ్చాను. నా చిన్ననాటి స్నేహితుడివి కాబట్టి నీతో మనసు విప్పి చెబుతున్నాను. పెళ్ళంటూ చేసుకుంటే ఆమెనే చేసుకుంటాను. లేకపోతే బ్రహ్మచారిగానే వుండిపోతాను. ఇదిగో సిటీ ఎడిషన్‌లో పూర్తి వివరాలు ప్రచురించారు చూడు." అని వార్తాపత్రిక అతని చేతి కందించాడు రాజేష్.

రాజేష్ చెప్పిన వివరాలు, న్యూస్ పేపర్లో వచ్చిన ఆమె ఫోటో చూడగానే సుధీర్‌కు విషయం పూర్తిగా అర్థమయ్యింది.

"రాజేష్! గోపాలరావుగారు మా డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరున్న ఆఫీసర్. నేను తప్పకుండా ట్రై చేస్తాను."

"ట్రై చెయ్యడంకాదు. సక్సెస్ చెయ్యాలి."

సుధీర్ మీదవున్న అభిమానంతో, సంవత్సరం గడిచాక గానీ, కూతురి పెళ్ళి చేయదలచుకోని గోపాలరావు గారు 'సుస్మిత' పెళ్ళి చూపుల కంగీకరించాడు.

సంస్కారం ఉట్టిపడే రాజేష్ మొహం సుస్మితను కూడా ఆకట్టుకుంది. పెద్ద కంపెనీకి జనరల్ మేనేజరు, పైగా తనను కోరి పెళ్ళి చేసుకుంటానన్న వ్యక్తి అతనే కావడంతో ఆమెకు పెద్దగా అభ్యంతరం లేకపోయింది. "తను ప్రేమించే వ్యక్తి కంటే, తనను ప్రేమించిన వ్యక్తిని

"పెళ్ళిచేసుకుంటేనే ఆడదాని జీవితం బాగుంటుంది" అన్న సిద్ధాంతం నమ్మిన వ్యక్తి ఆమె.

సుస్మిత పరీక్షలయ్యాక రాజేష్, సుస్మితల వివాహం వైభవంగా జరిగింది. మ్యారేజ్ రిసెప్షన్ రోజున అందరూ అతన్ని అభినందించినవారే

"అందమైన అమ్మాయిని కొట్టేశావ్ గురూ."

'మగాళ్ళందరిలోకి అదృష్టవంతుడివి నువ్వే రాజేష్."

"నాకు పెళ్ళయిపోయిందిగాని లేకపోతే నేనే సుస్మితను దక్కించుకునేవాణ్ని."

"అదృష్టవంతుడివి గురూ! రతీదేవి లాంటి భార్య దొరికింది. నీకు ప్రతిరోజూ నవరాత్రే!"

మిత్రుల పొగడ్తలకు రాజేష్‌కు కొద్దిగా గర్వం కలిగింది. మర్నాడు ఆఫీసులో కూడా చనువుగా వుండే కొద్దిమంది సుస్మితను భార్యగా పొందినందుకు అభినందించారు. కొద్దిరోజులు గడిచేసరికి భార్యతో బయటకు వెళ్ళిన రాజేష్‌ని, అతని అదృష్టాన్ని పొగుడుతున్న వారి సంఖ్య పెరిగిపోయింది.

❋ ❋ ❋

సుస్మిత, రాజేష్‌ల వివాహం జరిగి రెండు నెలలు గడిచాయి. ఒకరోజు సాయంకాలం భార్యతో షికారుకు వెళ్ళి వచ్చాక భోజనం చేసి పడకమీదకు చేరాడు రాజేష్.

పలుచని తెల్లని చీర, చేతిలో పాలగ్లాసు, తల్లో మల్లెపూలతో వయ్యారంగా కదిలివస్తున్న భార్యనుచూసి ఈ అందమంతా తన స్వంతమన్న గర్వం వచ్చిందతనికి. కాసేపు కబుర్లు చెప్పాకా, లైటార్పి భార్యను దగ్గరకు తీసుకున్నాడు. గువ్వలా ఒదిగిపోయింది. ఆమె అతని కౌగిల్లో. తన్మయత్వంగా మూసుకున్న ఆమె కళ్ళను ముద్దు పెట్టుకున్నాడతను. క్రమంగ ముద్దుల వర్షంలో తడిపేసాడామెను.

అంతే! ఉన్నట్టుండి అతని ఫ్రెండ్స్ కామెంట్సు అతనికి అకస్మాత్తుగా గుర్తుకువచ్చాయి.

"రంభలాంటి పెళ్ళాం దొరికింది గురూ!"

"నాకు పెళ్ళయిపోయిందిగానీ, లేకపోతే సుస్మితను నేనే చేసుకుందును."

"నీకు ప్రతిరోజు మధురరాత్రే!"

ఈ కామెంట్లతో పాటు అతని స్నేహితుల రూపాలు గుర్తుకు రావడమేగాక వారందరూ ఆమె ప్రక్కన కూర్చొని ఆమెని ఆరాధిస్తున్నట్లుగా తోచింది. ఆ భావన రాగానే అతనిలోని ఆవేశం చప్పున చల్లారిపోయింది. కౌగిలిలోని భార్యని ఒక్కసారి వదిలేసి నిస్పృహగా దిండుమీద వాలిపోయాడు.

ఎంతో పరవశంతో, మధురమైన అనుభూతులను ఊహించుకుంటున్న సుస్మిత ఒక్కసారి నిరాశకు లోనయ్యింది.

ఏమైంది? రాజేష్ ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడు? తనను ఇష్టపడే చేసుకున్నాడు కదా! ఒకవేళ ఒంట్లో బాగుండలేదా? పరిపరివిధాల ఆలోచించిందామె. కానీ, తెగించి అతన్ని అడగలేకపోయిందామె.

ప్రొద్దుటే మళ్ళీ చాలా సిల్లీగా వుంటున్నాడు. రాత్రయ్యేసరికి మామూలే. ఆమెను దగ్గరకు తీసుకోవడం ఏవేవో ఆలోచనలు రావడం అవుటాఫ్ మూడ్‌గా మారిపోవడం

పదిహేను రోజులు గడిచేసరికి భార్యాభర్తలిద్దరూ విపరీతమైన మానసిక ఒత్తిడికి లోనయ్యారు.

❋ ❋ ❋

ఒకరోజు సాయంకాలం రాజేష్ ఇంటికి వచ్చేసరికి సుస్మిత గుమ్మంలో నిలబడివుంది. ఆకాశం రంగు పట్టుచీర, మాచింగ్ జాకెట్టుతో అసలే బంగారపు రంగులో వుండే సుస్మిత ఆ డ్రస్సులో నీలాల సుందరిలా ముగ్ధమోహనంగా ఉంది.


కారుదిగి డోర్‌వేసి ఆమెకేసి ప్రేమగా చూసిన రాజేష్‌కు ఆమె తనకేసి కాకుండా రోడ్డు వైపు చూస్తున్నట్లని పించిందతనికి. అతనిలో కోపం కట్టలు త్రెంచుకొని ఉరికింది.

"ఎవడికోసం నిలబడ్డావ్? పదలోపలకు."

అతని ములుకుల్లాంటి పలుకులకు నిశ్చేష్టురాలై పోయింది.

ఏమిటి ఇంతదారుణంగా మాట్లాడుతున్నాడు? తనను ఏరికోరి పెళ్ళిచేసుకున్నది తనని నిత్యం వేధించడానికేనా?

కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరుగుతుండగా లోపలకు వెళ్ళి హృదయ విదారకంగా విలపించింది.



అరగంట గడిచాకా మనసు దిటవు చేసుకుని తనే స్వయంగా కాఫీ కలిపి గదిలోకి పట్టుకు వెళ్తూ లోపల్నుంచి మాటలు వినిపించడంతో ఆగి పోయిందామె.

"స్మితా డియర్! నన్ను క్షమించు. నిన్ను చాలా బాధపెడుతున్నాను కదూ నాప్రవర్తనతో. ఎంతో అందమైన అమ్మాయిని భార్యగా పొందాలని ఎంతోకాలం అన్వేషించి చివరకు నిన్ను పెళ్ళిచేసుకున్నాను. నీ సాహచర్యంతో నా జీవితం నందనవనమవుతుందని ఎన్నో బంగారు కలలు కన్నాను. కానీ, నీ అందమే నా పాలిట శత్రువవుతుందని కలలో కూడా ఊహించలేదు. ప్రతివాడూ నీ అందాన్ని పొగుడుతూంటే నాలోని నరాలు ఉడుకెత్తి పోతున్నాయి. వాళ్ళని ఏం చేయలేక నాకోపాన్ని, అసహనాన్ని నీపై చూపిస్తున్నాను. క్షమించు స్మితా డియర్."

సోఫాలో కూర్చుని పర్స్‌లోని సుస్మిత ఫోటోకేసి చూస్తూ ఆవేదనగా చెపుతున్నాడు రాజేష్. కిటికీలోంచి ఆదృశ్యాన్ని చూసిన సుస్మిత హృదయం ద్రవించిపోయింది.

ఛీ ఛీ! తనెంత తప్పుగా అర్థంచేసుకుంది రాజేష్‌ని! తనని గాఢాతిగాఢంగా ప్రేమించిన వ్యక్తిని తప్పుగా అంచనా వేసుకొంది.

నిజమే! అతను చెప్పింది నిజమే! తన అందం అతని పాలిటే కాదు తనపాలిట కూడా శత్రువుగా మారింది. తను అందంగా వుండబట్టే కదా అందరూ తనని ప్రత్యేకంగా కాంక్షతో చూస్తున్నారు.

తన ఈ అందమైన రూపాన్ని పోగొట్టుకుంటే తన భర్త తనకు చేరువవుతాడేమో! నిజమే! నిజమే తను సాధారణమైన స్త్రీగా వుంటే తనమీద కామెంట్లూ వుండవు, తననెవరూ విలక్షణంగానూ చూడరు.

తన రూపాన్ని వికారంగా మార్చుకోవాలంటే

## ఆత్రేయ అభిమాని

విలన్ వేషాలు వేసి కర్కశంగా కనిపించే కోట శ్రీనివాసరావులో మంచి భావుకుడు, రచయిత వున్నారన్న విషయం బహు కొద్ది మందికే తెలుసు.

ఆత్రేయ అభిమాని అనేకంటే భక్తుడు అంటే సరైన మాటేమో... సెట్‌లో మంచి మూడ్‌లో వున్నప్పుడు గుర్తు చెయ్యాలి. అపుడు ఆత్రేయ పాటల పల్లవుల వర్షం కురిపిస్తాడు. ఆ పాటల్లోని మాటల మర్మం కూడా విడమర్చి చెప్పగల తెలివితేటలూ వున్నాయి.

తన ఒంటి మీద గాయం చేసుకుంటే! గాయం త్వరగా మానిపోతుంది! వంటి మీద వాతలు పెట్టుకుంటే సరి! వాతలు ఎన్ని చోట్లని పెట్టుకోంటుంది?

ఆ! తన రూపాన్ని చాలా వికారంగా మార్చుకోవాలంటే మొహం మీద ఆసిడ్ పోసుకుంటే సరి! అమ్మో ఏసిడ్ బాధకు తట్టుకోలేక తన ప్రాణం పోతే! తన ఆశలు తీరకుండానే చనిపోవడం వలన సాధించిన దేముంటుంది?

కొద్దిగా కిర్సనాయిలు ఒంటిమీద పోసుకొని నిప్పంటించుకొంటే సరి!

కరెక్టు! ఒళ్ళు కాలిన వ్యక్తిని చూస్తే ఎవరికైనా జాలేస్తుంది. కాంక్ష కూడా కలగదు!

ఒకవేళ తను ప్రమాదవశాత్తు మరణిస్తే! రాజేష్ తనని కిర్సనాయిలు పోసి అంటించేశాడని అతనిని పోలీసులు శిక్షిస్తారు.

దీనికి మార్గం ఏమిటి?

తను ఇష్టపూర్వకంగానే ఈ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నట్లుగా తన డైరీలో రాసుకోవాలి. అప్పుడు జరగరానిది జరిగితే రాజేష్‌కు ప్రమాదముండదు.

తన ప్లానంతా డైరీలో రాసుకొంది.

నిద్రరాకపోవడంతో స్లీపింగ్ పిల్ వేసుకుందామె.

సుస్మితను అనరాని మాటన్నందుకు బాధపడుతూ డ్రాయింగ్ రూంలో సోఫాలోనే నిద్రపోయాడు రాజేష్.

చెల్లెలి కాపురం చూద్దామని వచ్చిన సునీల్ బావగారు సోఫాలోనే నిద్రించడం చూసి ఆశ్చర్యపోయాడు. లోపలకు వెళ్ళి చూస్తే టేబుల్ లాంపు వెలుగులో తెరిచివున్న డైరీ కన్పించింది. మంచం మీద సుస్మిత నిద్రపోతోంది.

తప్పని తెలిసినా భార్యాభర్తల మధ్య విభేదాలు డైరీ ద్వారా తెలుస్తాయని డైరీ చదివిన సునీల్ నిర్ఘాంతపోయాడు.

ఎంత దారుణమైన ఆలోచనలో వుంది సుస్మిత.

సరిగ్గా సమయానికి తను రాబట్టిగానీ లేకపోతే ఎంతఘోరం జరిగిపోయేది. తీవ్రంగా ఐదు నిముషాలు ఆలోచించిన సునీల్‌కు ఒక మెరుపులాంటి ఆలోచన వచ్చింది. నెమ్మదిగా చెల్లాయిని నిద్రలేపాడు. అన్నగారిని చూడగానే ఆమె హృదయం గట్టుతెగిన గోదావరిలా మారింది. చెల్లాయిని సముదాయించి భయం లేదు నేనున్నానని అభయమిచ్చాడు సునీల్.

❀ ❀ ❀

మర్నాడు సాయంత్రం సుస్మిత పుట్టిన రోజు పార్టీ చాలా ఆడంబరంగా జరిగింది. సిటీలోని బిజినెస్ మాగ్నెట్లు, డాక్టర్లు, లాయర్లు హైక్లాస్ సొసైటీ అంతా బర్త్‌డే పార్టీలో పాల్గొన్నారు. డాక్టరు శ్రీనివాసరావుగారి భార్య సరస్వతి పాడిన లలితగీతాలు అందర్నీ అలరించాయి. సుస్మిత ఫ్రెండ్స్ ఎక్కువమంది ఈ పార్టీలో కనిపించడం రాజేష్‌కు కొత్తగా కనిపించింది. దాదాపు అందరూ తనని ప్రత్యేకంగా కలిసి మా సుస్మితకు ఇంత అందగాడైన భర్త లభిస్తాడని ఊహించలేదని" అభినందించడం అతడిని వివశుణ్ణి చేసింది. పార్టీ ముగియగానే సునీల్ అర్జంటు పనివుందని వెళ్ళిపోయాడు.

చాలాకాలానికి భార్యాభర్తలిద్దరూ ఆనందంగా ఆరోజు గడిపారు.

పదిరోజులు గడిచాక సుస్మిత ఫ్రెండు బంగారమ్మ యింట్లో జరిగిన ఆర్ట్ ఎగ్జిబిషన్‌కు సతీసమేతంగా వెళ్ళాడు రాజేష్. బంగారమ్మ భర్త సూర్యనారాయణరాజు సిటీలో లీడింగ్ డాక్టర్. బంగారమ్మ వేసిన పెయింటింగ్స్ అతిధుల్ని బాగా ఆకట్టుకున్నాయి. కృష్ణుని వేణుగానానికి పరవశిస్తున్న గోపికలు, ఆలమందలు వున్న చిత్రం, గుజరాత్ భూకంప భీభత్సం, తాండవ గణపతి చిత్రాలు ఎగ్జిబిషన్‌కే హైలైట్‌గా నిలిచాయి. ఇక్కడ కూడా సుస్మిత ఫ్రెండ్సు రాజేష్‌ని కలిసి చాలా ఆత్మీయంగా మాట్లాడి, అతని డ్రెస్ సెలక్షన్‌ని పొగిడి మరీ వెళ్ళారు.

కృత్రిమత్వం లేని ఆ వాతావరణం అందరికీ నచ్చింది. మగవాళ్ళు కబుర్లు చెప్పుకుంటుంటే, ఆడవాళ్ళు మేడపై వున్న మల్లెలన్నీ కోసి రాశిగా

## ఎలా?

ఎవర్రా.... నన్ను నేరస్థుడనేది? అన్నట్లు చూస్తున్నాడు కదూ... సంజయ్‌దత్ ఇటీవలే కోర్టుకెళ్ళి తిరిగి వచ్చాడు.

'ప్రెస్' అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ నేను 'నిరపరాధిని.' అన్యాయంగా నా మీద కేసులు బనాయించారు. అమ్మచాటు బిడ్డగా పెరిగాను కాబట్టి.... నేను నోరెత్తలేకపోయాను. ఫలితం కొన్ని కోట్ల విలువైన కెరీర్‌ని చేతులారా పోగొట్టుకున్నాను. ఇప్పుడు బాధపడి ప్రయోజనం లేదు.... అయినా నన్ను ప్రశాంతంగా వుండనివ్వకపోతే ఎలా? అంటున్నాడు సంజయ్.







## పులుసు పాత్రలే లేవా?

పులుసు పాత్రలు వేసి మగవాళ్ళని కవ్వించే పాత్రల్లో మెప్పించి.... ఆశేషాంధ్ర కోటికీ చేపల పులుసు పంచిపెట్టిన వైవిజయ చెన్నై నుంచి కేవలం సినిమా పాత్రల కోసమే. 'భాగ్య నగరానికి వచ్చింది అయితే నెలకి అయిదు వేలు అద్దె కట్టుకోవడం తప్ప ఫలితం శూన్యం. పెద్దలు నాకివ్వాలంటే కథలో పాత్రలే కరువయ్యాయా? అయినా ప్రతి సినిమాకీ ఓ పులుసు పాత్ర వుంటుంది కదా? అదీ లేదా? అంటోది బాధగా వైవిజయ.

పోశారు. నేను డాక్టర్ని, నేను లాయర్ని, నేను కమిషనర్ భార్యని. నేను రెవెన్యూ అధికారిని అన్న భావనను విడిచి అందరూ సయోధ్యగా చాపపై కూర్చొని మల్లెల్ని మాలలుగా కట్టారు. డిన్నర్‌లో ఐటమ్స్ జున్ను, బొబ్బట్లు, అరిసెలు అందరికీ నచ్చాయి.

మర్నాడు రాజేష్ ఫ్రెండ్స్ లంచ్ అవర్లో అతన్ని కలిశారు.

"ఏంటి గురూ! ఈ మధ్య మామీద శీతకన్నేసావ్! గోపాల కృష్ణుడిలా లేడీస్ పార్టీలకే వెళ్తున్నావ్".

"అప్సరస లాంటి భార్య వుండగా మనవాడికి లోటేంటి? ఏంగురూ?"

"ఏది ఏమైనా నువ్వూ, చెల్లాయి అలా జంటగా వెళ్తుంటే చూడటానికి రెండు కళ్ళూ చాలడం లేదు రాజా".

ఫ్రెండ్సు ఎన్ని రకాలుగా కామెంట్స్ చేసినా రాజేష్ చిరునవ్వే వారికి సమాధానమైంది.

ఒకరోజు యింటికి వెళ్ళేసరికి సుస్మిత, మరొకావిడతో మాట్లాడుతూ కన్పించింది.

"ఏవండీ! వీరు భారతీదేవి. సునీల్ అన్నయ్య ఫ్రెండ్ మోహనకృష్ణగారి మిసెస్." పరిచయం చేసింది సుస్మిత.

"నమస్తే!" చేతులు జోడించాడు రాజేష్.

"నమస్తే!" అంది భారతీదేవి.

"మీరు మాట్లాడుతూ వుండండి. నేను కాఫీ పట్టుకొస్తాను" అని కిచెన్‌లోకెళ్ళింది సుస్మిత.

రాజేష్ బిజినెస్ గురించి, తెహల్కా డాట్ కామ్ గురించి, జయలలిత కేసులు గురించి, అమెరికానుండి తిరిగి వస్తున్న భారతీయుల గురించి, సాఫ్ట్‌వేర్ రంగం గురించి భారతీదేవి ఏమడిగినా ధారాళంగా, రీజనింగ్‌గా రాజేష్ చెప్పిన సమాధానాలు ఆవిణ్ణి ఆకట్టుకున్నాయి. ఆ... ఒక్క విషయం తప్పించి అతను ఓ మూవింగ్ జి.కె. లైబ్రరీలా ఆమెకు స్ఫురించాడు. ఈలోగా సుస్మిత కాఫీలు తీసుకువచ్చింది. రాజేష్ కాఫీ తాగే స్టైల్ కూడా ఆవిణ్ణి ఆకర్షించింది. ఆ విషయమే రాజేష్‌తో అంటే "థాంక్స్" అని లోపలకు వెళ్ళిపోయాడు.

భారతీదేవిని సాగనంపడానికి గేటువరకూ వచ్చింది సుస్మిత.

"ఏమ్మా! ఇప్పుడెలా వుంటున్నాడు నీతో రాజేష్?" అని ప్రశ్నించింది భారతీదేవి.

"మా పెళ్ళయిన తొలి రోజుల్లో ఎలా వుండేవారో అంత ప్రేమగానూ వుంటున్నారు. మీ సహాయం నేను మర్చిపోలేను".

"సుస్మితా! మీవారికి వున్న కాంప్లెక్సు సునీల్ చెప్పగానే నేను బాగా ఆలోచించాను. మీవారిలో చిన్నపిల్లవాడి మనస్తత్వం బాగా ఎక్కువగా వుందనిపించింది. ఒక పిల్లాడికి ఒక బొమ్మ వుందనుకొందాం. దానిని మిగతా పిల్లలు మెచ్చుకుంటే గర్వపడతాడు. ఒకసారి చూసిస్తామంటే స్నేహితులకివ్వడు. ఎవరైనా ఆ బొమ్మకేసి ఎక్కువసేపు చూసినా భరించలేడు. వాడితో దెబ్బలాటకు సిద్ధమవుతాడు. నా బొమ్మకేసి ఎందుకంత సేపు చూస్తున్నావని? ఎందుకంటే ఆ బొమ్మను తననుండి వాళ్ళు లాక్కుపోతారేమోనన్న భయం. కానీ... ఆ బొమ్మను ప్రతిరోజూ తనతోపాటు తీసుకువస్తాడు ఆడుకోవడానికి. స్నేహితులందరూ ఆ బొమ్మ తనకే స్వంతమైనందుకు ఈర్ష్యపడాలని. ఇదే కాంప్లెక్స్ మీవారిలోనూ పెరిగి పెద్దదయ్యింది. అయితే రాజేష్ మరీ సెన్సిటివ్ అవడం వలన ప్రతి మాటా అతని మెదడుపై పనిచేయడం వలన నిన్ను చూడగానే తన స్నేహితుల మాటలు గుర్తుకు వచ్చి నిన్ను అనురాగంగా ఆదరించలేకపోయేవాడు.

అయితే ప్రతి పురుషుడికి సహజంగా వుండే సుపీరియార్టీ కాంప్లెక్సు రాజేష్‌లో ఎక్కువగా వుండడం మనకి ఎంతో ఉపయోగపడింది.

అవును మేడం! మీరు యిచ్చిన సలహాతోనే ఈ పార్టీలు అరేంజ్ చేసి వారిలో చక్కని మార్పును తేగలిగాను. ఈ జన్మలో మీ మేలు మరువలేను అంటూ భారతీదేవి చేతులు తీసుకొని కళ్ళకద్దుకుంది సుస్మిత.

పిచ్చిపిల్లా! ఎక్కువగా ఆలోచించకు! యుఆర్‌లక్కీ! గాడ్ బ్లెస్ యూ అంటూ ఆమె భుజం మీద ఆప్యాయంగా తట్టి ఫియట్ ఎక్కి ఇంటికి వెళ్ళిపోయింది సైకియాట్రిస్ట్ భారతీదేవి.

తన వైవాహిక జీవననౌక సుడిగుండాల బారిన పడకుండా కాపాడి తనకు ఆనందాన్ని, అందమైన భవిష్యత్తును ప్రసాదించిన ఆ దేవత వెళ్ళిన వైపే ఆరాధనగా చూస్తూ చేతులు జోడించి నమస్కరించింది సుస్మిత. ❋

